కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజల కోసం ప్రతి అంతస్తులోనూ పబ్లిక్ వెయిటింగ్ హాల్స్ ఏర్పాటు చేశారు. కూర్చునేందుకు కుర్చీలు ఏర్పాటు చేయగా, ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

- కార్పొరేషన్, జనవరి 21

కళాకారులను అభినందిస్తున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్

కళాకారులకు అభినందన

కమాన్‌చౌరస్తా, జనవరి 21: నగరంలోని చైతన్య కళాభారతి కళాకారులు ఇటీవల ప్రదర్శించిన చీకటి పువ్వు నాటికకు నంది అవార్డు వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, కవ్వంపల్లి సత్యనారాయణ తమ క్యాంపు కార్యాలయాల్లో ఆదివారం అభినందించారు. అనంతరం కళాకారులను ఎమ్మెల్యేలు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు తిప్పర్తి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి మంచాల రమేశ్, కోశాధికారి గద్దె ఉదయ్‌కుమార్, కార్యనిర్వాహక కార్యదర్శి కొత్త కొండ సత్యనారాయణ, సభ్యులు అనిల్ కుమార్, రంగు వెంకటనారాయణ, ఉద్దండి రాజేందర్, కరుణాకర్, పాత వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

హౌసింగ్‌బోర్డుకాలనీ, జనవరి 21: ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హామీ ఇచ్చారు. తెలంగాణ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను ఆదివారం ఆయన కరీంనగర్‌లో తన నివాసంలో ఆవిష్కరించి, మాట్లాడారు. 317 జీవో ద్వారా ఉద్యోగులకు జరిగిన అన్యాయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా చైర్మన్ జక్కోజు వెంకటేశ్వర్లు, ఉమ్మడి జిల్లా ముఖ్య సమన్వయ కర్త మహ్మద్ ఫయాజ్ అలీ, కో-ఆర్డినేటర్ నాగేందర్ సింగ్, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు విజయభాస్కర్, ఉపాధ్యక్షుడు బండ శ్రీనివాస్, కార్యదర్శులు కర్నె రవీందర్, రఫీ, తిరుపతి చారి, కనకయ్య, సత్యనారాయణ, సంపత్ రెడ్డి, కిరణ్, జీ కనకయ్య ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319418-All
EDUCATION
★Admissions: రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, M.Tech, D-Pharma, B.Pharma, B.Sc. (Agri.), B.Sc. (Nursing), B.Ed, B.Ped, MBA, MCA. Eligible for all Jobs. Ph: 8866977112, 339.
NT-319803-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
నమస్తే తెలంగాణ
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైనుకు 50/- మాత్రమే
3+1 ఫ్రీ ఆఫర్
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

'పది' పరీక్షలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

మంత్రి పొన్నం ప్రభాకర్

డైరీ ఆవిష్కరిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

కమాన్‌చౌరస్తా, జనవరి 21: పదో తరగతి పరీక్షలపై ప్రధానోపాధ్యాయులు దృష్టి పెట్టాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన డైరీని ఆదివారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. త్వరలో ప్రధానోపాధ్యాయులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీవిడపు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నలుమాసు సుదర్శనం, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఏనుగు ప్రభాకర్ రావు, జిల్లా కోశాధికారి పులి అశోక్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ పాము మోహన్, హెడ్ క్వార్టర్ సెక్రటరీ మియాపురం మధుసూదనాచారి, ఉపాధ్యక్షుడు దేవ శంకర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ దీక్షితులు, కార్యవర్గ సభ్యులు సత్యనారాయణ, రేవెల్లి రాజయ్య, లక్ష్మణ్ రావు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉంటా

చిగురుమామిడి జనవరి 21: నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. నవాబ్‌పేట్ గ్రామంలో కాంగ్రెస్ గ్రామాధ్యక్షుడు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి ఇంట్లో ఆదివారం జరిగిన శుభకార్యానికి హాజరయ్యారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. ప్రజలకు సమస్యలు ఉంటే నియోజకవర్గ కార్యాలయంలో తనను సంప్రదించాలని కోరారు. మంత్రి వెంట జడ్పీటీసీ గీకురు రవీందర్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్‌కుమార్, చింతపూల నరేందర్, నరేందర్ రెడ్డి తదితరులున్నారు.

రైల్వే ఆస్తులకు నష్టం కలిగించే వారిపై చర్యలు

హుజూరాబాద్‌టౌన్ (జమ్మికుంట), జనవరి 21: రైల్వే ఆస్తులకు నష్టం కలిగించిన వారిపై చర్యలు తప్పవని రైల్వే సీఐ రామ్మూర్తి హెచ్చరించారు. మడిపల్లె రైల్వే గేటు, జమ్మికుంట రైల్వే స్టేషన్ వద్ద ఆదివారం ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రామ్మూర్తి మాట్లాడుతూ, శనివారం రాత్రి జమ్మికుంట రైల్వే స్టేషన్ దాటిన తర్వాత మడిపల్లి రైల్వే గేట్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తులు పుణె-ఖాజీపేట్ ఎక్స్‌ప్రెస్ రైలుపై రాళ్లు విసిరినట్లు తెలిపారు. రాళ్లు విసిరితే రైలులో వెళ్లే ప్రయాణికులకు గాయాలు అవుతాయని పేర్కొన్నారు. రైల్వే ఆస్తులకు నష్టం కలిగించే చర్యలకు పాల్పడిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పోస్టర్ ఆవిష్కరణ

గంగాధర, జనవరి 21: తాడిజెర్రి గ్రామంలో ఆదివారం వికసిత్ భారత సంకల్ప యాత్ర నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి గ్రామస్తులకు వివరించారు. అనంతరం వికసిత్ భారత సంకల్ప యాత్రకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఇక్కడ సర్పంచ్ కనకమ్మ, వీడీసీ చైర్మన్ సురేందర్, అంగన్‌వాడీ, ఆరోగ్య, జీపీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

23లోగా పరీక్ష ఫీజు చెల్లించాలి

తెలంగాణచౌక్, జనవరి 21: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విశ్వ విద్యాలయం డిగ్రీ ద్వితీయ సంవత్సరం మూడో సెమిస్టర్, తృతీయ సంవత్సరం ఐదో సెమిస్టర్ పరీక్ష ఫీజు ఈనెల 23వ తేదీలోగా చెల్లించాలని విశ్వవిద్యాలయం ప్రాంతీయ సమన్వయ అధికారి ఆడెపు శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ బీఏ, బీకాం, బీఎస్సీ ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులు కూడా ఈనెల 23వ తేదీలోగా ఫీజు చెల్లించాలని సూచించారు. వివరాలకు ఎస్సారార్ కళాశాలలో ని స్టడీ సెంటర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.



బంగారు మైసమ్మకు మొక్కు చెల్లిస్తున్న వినోద్‌కుమార్

బంగారు మైసమ్మను దర్శించుకున్న వినోద్‌కుమార్

కమాన్‌చౌరస్తా, జనవరి 21: జిల్లా కేంద్రంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో నారదాసు వసంత్ రావు-స్రవంతమ్మ ఇంటి ఆవరణలో వెలిసిన బంగారు మైసమ్మ తల్లిని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అంతకు ముందు అభిషేక కార్యక్రమం, ఒడిబియ్యం, బోనం సమర్పించి, మొక్కులు చెల్లించారు. ఇక్కడ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణా రావు, నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్, నారదాసు వసంతరావు, పల్లవి స్వచ్ఛంద సేవా సంస్థ జిల్లా అధ్యక్షుడు వొడ్నాల రాజు, జక్కుల నాగరాజు, దూలం సంపత్, పెరుమండ్ల అభిషేక్, అనిల్ ముదిరాజ్, మధు పటేల్, హరీశ్ యాదవ్ ఉన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

తిమ్మాపూర్ రూరల్, జనవరి 21 : బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మన్నెంపల్లి ఉపసర్పంచ్ పొన్నం అనిల్‌గౌడ్ రూపొందించిన -2024 క్యాలెండర్‌ను రాష్ట్ర ప్రణాళికా సంఘం మాజీ ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ , బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు మానకొండూర్‌లో ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం మండలాధ్యక్షుడు రావుల రమేశ్, రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డికి క్యాలెండర్లు అందించారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికలకు బీఆర్ఎస్ శ్రేణులు సమాయత్తం కావాలన్నారు. కాంగ్రెస్ తప్పుడు హామీలతోనే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిందన్నారు. లోక్ సభ ఎన్నికల్లో ఆ పార్టీ తేలిపోతుందని పేర్కొన్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి 45 రోజుల పాలనలో కేవలం ఒక్క హామీ మాత్రమే అమలు చేశారన్నారు. కార్యక్రమములో బీఆర్ఎస్ నాయకులు నాంపల్లి శంకర్, నార్ల అశోక్, గుంటి వెంకటేశ్, సదయ్య, వేణుకుమార్, రమేశ్, సంపత్, రంజిత్ పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

హుజూరాబాద్‌టౌన్, జనవరి 21: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని సామాజిక సహాయకర్త, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వర్ధినేని రవీందర్ రావు పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం వాకర్స్‌కు క్రీడా పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రవీందర్‌రావు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరిరక్షణ కోసం రోజుకు గంట పాటు వాకింగ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వేముల గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి సీహెచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్లు కొన్ని రాజిరెడ్డి, సొల్లు సారయ్య, రవీందర్, భాగ్యలక్ష్మి, వాకర్స్ అసోసియేషన్ నాయకులు ఎండీ మతిన్, శిల్పి శ్రీనివాస్, మండల యాదగిరి, వేణు, వేల్పుల రత్నం, మాజీ అధ్యక్షుడు డిష్ రమేశ్, వాకర్స్ పాల్గొన్నారు.

'సాధన'లో వీడ్కోలు సంబురాలు

కమాన్‌చౌరస్తా, జనవరి 21: స్థానిక జ్యోతినగర్‌లోని సాధన పాఠశాలలో ఆదివారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. పాఠశాల చైర్మన్ సీహెచ్ శ్రీనివాస్ రావు, అకాడమిక్ డైరెక్టర్ సీహెచ్ నీలిమ మాట్లాడుతూ, విద్యార్థులు ప్రణాళికా బద్ధంగా చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. అనంతరం విద్యార్థులు చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఇక్కడ ప్రిన్సిపాల్ వీ కుమారస్వామి, హెచ్ఎం ధనలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రికెట్ కిట్ అందజేత

గంగాధర, జనవరి 21: గంగాధర క్రికెట్ జట్టుకు మాజీ ఎంపీటీసీ పెరుక శ్రావణ్ ఆదివారం క్రికెట్ కిట్, టీషర్టులు అందజేశారు. అలాగే, ఎస్ఐ పులిచెర్ల ఉదయ్ క్రికెట్ బ్యాట్లు పంపిణీ చేశారు. ఇక్కడ క్రీడాకారులు పవన్, శశికిరణ్, శ్రీనివాస్, విజయ్, ప్రవీణ్, లవన్, వినోద్, మనోజ్, విజయ్, వివేక్, ప్రణయ్, నరేశ్, ఉపేందర్ ఉన్నారు.

లెనిన్ స్ఫూర్తితో ఉద్యమిస్తాం

తెలంగాణచౌక్, జనవరి 21: ప్రపంచ విప్లవకారుడు లెనిన్ స్ఫూర్తితో జిల్లాలో ఉద్యమిస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి పేర్కొన్నారు. లెనిన్ శత వర్ధంతిని పురస్కరించుకొని పార్టీ కార్యాలయం (ముకుందలాల్ మిశ్రా భవనం)లో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మిల్కూరి వాసుదేవరెడ్డి మాట్లాడారు. ఇక్కడ సీపీఎం నాయకులు గుడికందుల సత్యం, ఎడ్ల రమేశ్ పాల్గొన్నారు.

ఆర్మీ శిక్షణ అధికారుల పర్యటన

గంగాధర, జనవరి 21: ఉద్యోగ శిక్షణలో భాగంగా ఆర్మీ ఇంజినీరింగ్ సర్వీసెస్ శిక్షణ అధికారుల బృందం ఆదివారం మధురానగర్‌లో పర్యటించారు. గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామానికి సంబంధించిన మ్యాప్ వేశారు. గ్రామంలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించారు. ఇక్కడ సర్పంచ్ వేముల లావణ్య-అంజి, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

ఇద్దరికి గాయాలు

వీణవంక, జనవరి 21: నర్సింగాపూర్‌కు చెందిన ఉయ్యాల బూదమ్మ, తాటికంటి రాజయ్య ఆదివారం ఇంటి పరిసరాల్లో పనులు చేసుకుంటుండగా పిచ్చి కుక్క దాడి చేసింది. బూదమ్మకు తీవ్ర గాయాలు కాగా, హుజూరాబాద్ దవాఖానకు తరలించారు. మెరుగైన చికిత్స కోసం వరంగల్‌లోని ఎంజీఎంకు తరలించారు.

మాజీ ఎమ్మెల్యేకు పలువురి పరామర్శ

బొడిగ శోభను పరామర్శిస్తున్న చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, నాయకులు

సైదాపూర్, జనవరి 21: చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభ భర్త గాలన్న ఇటీవల మృతిచెందగా, బాధిత కుటుంబసభ్యులను బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్, వేర్వేరుగా పరామర్శించారు. వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అలాగే, మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభను నాయకులు మేచినేని నవీన్‌రావు, సాగి మహిపాల్‌రావు, శంకర్‌గౌడ్, స్వామి పరామర్శించారు.

హనుమాన్ చాలీసా పారాయణం

సీతారామచంద్రస్వామికి హారతి ఇస్తున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్

కమాన్‌చౌరస్తా, జనవరి 21 : అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా కరీంనగర్‌లోని మార్క్‌ఫెడ్ గ్రౌండ్‌లో ఆదివారం అయోధ్య సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హనుమాన్ చాలీసా పారాయణం కార్యక్రమానికి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం, 5 లక్షల పుష్పాలతో సీతారామచంద్ర స్వామి వారికి పుష్పార్చాణ చేశారు. వేడుకల్లో పరబ్రహ్మానంద గిరి స్వామి, సంతోష్‌కుమారాచార్యులు, శ్రీనివాస్, కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్ పాల్గొన్నారు.

సర్టిఫికెట్ల ప్రదానం

కొత్తపల్లి, జనవరి 21: విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసం పెంపొందించడానికి మార్షల్ ఆర్ట్స్ క్రీడ ఎంతగానో దోహదపడుతుందని మానేరు విద్యాసంస్థల అధినేత, ఒలింపిక్ సంఘం ఉమ్మడి జిల్లా ప్యాట్రన్ కడారి అనంతరెడ్డి పేర్కొన్నారు. స్థానిక మంకమ్మ తోటలోని సాయి మానేరు పాఠశాలలో ఆదివారం జరిగిన బ్రూస్ కుంగ్ పూ మార్షల్ ఆర్ట్స్ బెల్టులు, సర్టిఫికెట్ల ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కరాటేలో రాణించిన క్రీడాకారులు అన్ని రంగాల్లో రాణిస్తారన్నారు. ఒలింపిక్ సంఘం ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ, కరాటే, కుంగ్ పూ క్రీడలకు కరీంనగర్ జిల్లా పెట్టింది పేరన్నారు. అనంతరం విద్యార్థుల ప్రదర్శన ఆధారంగా వివిధ రంగుల బెల్టులు, సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఇక్కడ ఒలింపిక్ సంఘం ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు తుమ్మల రమేశ్‌రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సంజీవ్‌రెడ్డి, చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ కోడూరి శేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

తేనె తయారీ పరిశ్రమ ప్రారంభం

రాంనగర్, జనవరి 21: మానకొండూర్ మండలం వెల్ది-లక్ష్మీపూర్ గ్రామాల మధ్య మామిడి తోటలో సహజ సిద్ధమైన తేనె తయారీ పరిశ్రమను ఆదివారం జిల్లా సంక్షేమాధికారి సరస్వతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. సహజ సిద్ధమైన తేనె పరిశ్రమ ఏర్పాటు, శిక్షణ కోసం సంజన, రఘు సెల్ నంబర్ 82974 71947లో సంప్రదించాలని పేర్కొన్నారు. పరిశ్రమల ప్రమోషన్ ఆఫీసర్ మధులత, లక్ష్మీపూర్ సర్పంచ్ అర్చన-భగవాన్ దాస్, శ్రీలత, లక్ష్మి, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, ఇంజినీర్ కోల అన్నారెడ్డి, శ్యాం, అచీవర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అధినేత చెర్మాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

'ప్రజల ఆకాంక్షలకు దూరంగా కాంగ్రెస్ పాలన'

హుజూరాబాద్‌టౌన్, జనవరి21: 'ఎన్నో ఆశలతో ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చారు.. కానీ ఆ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజల ఆకాంక్షలకు దూరంగా పాలన చేస్తున్నది.' బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ విమర్శించారు. హుజూరాబాద్‌లో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మేలు చేయాలని అధికారం ఇస్తే.. శ్వేతపత్రాలు, ప్రజాపాలన దరఖాస్తుల పేరిట కాలం గడుపుతున్నదని మండిపడ్డారు. ఆరు గ్యారెంటీల్లో ఒక్క హామీ కూడా సక్రమంగా అమలు చేయలేదన్నారు. మరోవైపు కేంద్రంలో బీజేపీ సర్కారు గర్భగుడి నిర్మాణం పూర్తి కాకున్నా పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధికోసం విగ్రహ ప్రతిష్ఠాపనకు పూనుకున్నదని దుయ్యబట్టారు.

బొమ్మనపల్లిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చిగురుమామిడి, జనవరి 21: బొమ్మనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997- 98 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆదివారం సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించారు. నాటి స్మృతులను స్నేహితులు గుర్తు చేసుకుంటూ, రాబోయే రోజుల్లో పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని నిర్ణయించుకున్నారు. అనంతరం అలనాటి గురువులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. సహపంక్తి భోజనం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం

మానకొండూర్ రూరల్, జనవరి 21: మండలంలోని గంగిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో 2001-2002 బ్యాచ్ 'పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని' ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, చిన్ననాటి జ్ఞాపకాలను నేమరేసుకున్నారు. అనంతరం అలనాటి గురువులు వెంకటేశ్, ఇఫ్తేకర్, జెలోజ్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించి, మెమెంటోలను అందజేశారు.

మంత్రిని కలిసిన టీఎన్జీవోస్ నాయకులు

కొత్తపల్లి, జనవరి 21: రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను టీఎన్జీవోస్ నాయకులు ఆదివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. టీఎన్జీవోస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన డైరీ ఆవిష్కరణతో పాటు ఉద్యోగుల సదస్సుకు హాజరుకావాలని కోరారు. ఇక్కడ టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి సంఘం లక్ష్మణ్‌రావు, కోశాధికారి ముప్పిడి కిరణ్‌కుమార్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు సర్దార్ హర్మీందర్‌సింగ్, కార్యదర్శి వెలిశాల సుమంత్‌రావు తదితరులున్నారు.

అనారోగ్యంతో అర్చకుడి మృతి

సైదాపూర్, జనవరి 21: సర్వాయిపేట గ్రామానికి చెందిన ప్రముఖ అర్చకుడు మఠం కుమారస్వామి శనివారం అనారోగ్యంతో మృతిచెందాడు. ఆయన భౌతికకాయాన్ని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ సందర్శించి, నివాళులర్పించారు. బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు.

కొనుగోళ్లపై ప్రత్యేక తగ్గింపు

హౌసింగ్‌బోర్డుకాలనీ, జనవరి 21: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్‌లోని కమాన్ నుంచి రూరల్ పోలీస్ స్టేషన్ రోడ్డులో గల మెట్‌పల్లి ఖాదీ భవన్‌లో ఈనెల 31వ తేదీ వరకు ఖాదీ వస్త్రాల కొనుగోళ్లపై 40% ప్రత్యేక తగ్గింపు ఇస్తున్నట్లు సంస్థ చైర్మన్ కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, ఖాదీ భవన్ మేనేజర్ భిక్షపతి ఆదివారం సంయుక్త ప్రకటనలో తెలిపారు. ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలు ధరించి, నేత కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరారు.

సమస్యలు పరిష్కరించాలి

కలెక్టరేట్, జనవరి 21: శాసనసభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రావు నరేశ్ కోరారు. నగరంలోని మంకమ్మతోటలో గల ఓ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం సంఘం జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సంఘం ప్రధాన కార్యదర్శి రాజ్‌మహ్మ ద్, జిల్లా ప్రతినిధులు ఎండీ ఇస్మాయిల్, నాగిరెడ్డి రఘుపతిరెడ్డి, లక్కాకుల వేణు, ఉన్నారు.

అలరించిన పైజామా పార్టీ

కరీంనగర్ రూరల్, జనవరి 21: బొమ్మకల్‌లోని బిర్లా ఓపెన్ మైండ్స్ పాఠశాలలో కిండర్ గార్డెన్ పిల్లలకు పైజామా పార్టీ పేరిట ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమం అలరించింది. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ బబితా విశ్వనాథన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముగిసిన చెస్ పోటీలు

కొత్తపల్లి, జనవరి 21: నగరంలోని వైశ్యభవన్‌లో విశ్వనాథ్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో మూడు రోజులుగా జరిగిన మొదటి కరీంనగర్ ఆల్ ఇండియా చదరంగ పోటీలు ఆదివారం సాయత్రం ముగిశాయి. రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ రవీందర్‌సింగ్ హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఇక్కడ కన్న కృష్ణ, ధోని శ్రీనివాస్, టోర్నీ కన్వీనర్ రాజేంద్రప్రసాద్, చీఫ్ ఆర్బిటర్ చంద్రమౌళి, సంజయ్, కుషి, గోన శ్రీనివాస్ పాల్గొన్నారు.

నియామకం

విద్యానగర్, జనవరి 21:బీజేపీ యువ మోర్చా నార్త్ జోన్ అధ్యక్షుడిగా రసబత్తుల వినయ్‌కుమార్‌ను నియమించినట్లు పార్టీ నగర అధ్యక్షుడు పాదం శివరాజ్ పేర్కొన్నారు. కాగా, తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ వినయ్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

క్రీడా హబ్‌గా కరీంనగర్

కొత్తపల్లి, జనవరి 21: కరీంనగర్ జిల్లా క్రీడాకారులకు, క్రీడారంగానికి, క్రీడా పోటీల నిర్వహణకు పుట్టినిల్లు అని, తెలంగాణలో కరీంనగర్ జిల్లా క్రీడాహబ్‌గా రూపుదిద్దుకుందని రాచకొండ డీసీపీ చంద్రమోహన్ పేర్కొన్నారు. కరీంనగర్ క్రికెట్ క్లబ్, సుఫా క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో నగరంలోని అంబేద్కర్ స్టేడియంలో జరుగుతున్న యూనిటీ కప్ క్రికెట్ లీగ్ సెమీఫైనల్ పోటీల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని మ్యాచ్‌ను ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంత క్రికెటర్లను వెలుగులోకి తీసేందుకు ఇలాంటి టోర్నమెంట్లు ఎంతగానో దో